శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## భక్తిశ్రద్ధలతో యాళివాహనసేవ



**బుచ్చి ఏఫ్రిల్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా యాళివాహనసేవను ఆలయంలో నిర్వహించారు. స్వామి వారిని అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. గ్రామోత్సవంలో భక్తులు కోదండరాముడ్ని, సీతామ్మవారిని దర్శించుకొని పరవశించారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక దర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి, పర్యవేక్షించారు.

## పోలేరమ్మ గ్రామోత్సవాలు



**అనంతసాగరం, ఏప్రిల్1 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల గ్రామంలో 31వ తేదీ నుండి మొదలైన శ్రీ పోలేరమ్మ పరమేశ్వరి దేవత నూతన పంచలోహ విగ్రహ సంప్రోక్షణ, పోలేరమ్మ గ్రామోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు వడియరాజులు మాట్లాడుతూ గ్రామ దేవత పోలేరమ్మ జాతరకు సహకరించిన పెద్దలకు కృజ్ఞతలు తెలిపారు. ఆదివారం గ్రామోత్సవం జరుగుతుందని ఆలయన నిర్వాహకులు వడియరాజులు తెలిపారు.

## మహిళ దారుణ హత్య



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ప్రతి రోజూ ఇటుకరాయి బట్టీ పనులకు వెళ్తున్న ఓ మహిళ శనివారం తెల్లవారుజామున కోవూరులోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దారుణహత్యకు గురైంది. కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు సమాచారం మేరకు కోవూరు మండలంనేతాజీనగర్ ప్రాంతానికి చెందిన నసీమా(56) యథావిధిగా శనివారం వేకువజామునే లేచి తన కుమారుడి మోటార్ సైకిల్‌లో ఇటుకరాయి బట్టీ పనులకు వెళ్లింది. అనంతరం కుమారుడు స్నానాలు చేసుకుని మసీదుకు వెళ్లాడు. ఈ నేపథ్యంలో ఓ యువకుడు మోటార్ సైకిల్‌లో నసీమాను పనుల దగ్గర నుంచి తీసుకుని వచ్చి సాయిబాబా గుడి సమీపం వరకు వచ్చినట్లు సీసీ ఫుటేజ్‌లో కూడా కానవస్తుంది. తీరా శనివారం తెల్లవారుజామున నసీమా తలకు తీవ్రగాయమై ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న లేఅవుట్‌లో మృతదేహమై పడి ఉంది. సమాచారం అందుకున్న కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. త్వరలోనే హంతకులను పట్టుకుంటామని ఎస్సై ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విఎస్‌యూలో మహిళలకు క్రీడా పోటీలు




**వెంకటాచలం ఏప్రిల్ 1 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మహిళలకు క్రీడ పోటీలను వీసి సుందరవల్లి ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. క్రీడల వలన ఆరోగ్యంతోపాటు మానసిక విల్లాసం కల్గుతుందన్నారు. క్రీడలకు వయస్సుతో సంబందం ఉండదని సూచించారు. రిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి మాట్లడుతూ గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. వ్యాదులనఉ దూరంగా ఉండాలంటే క్రీడలు చాల అవసరం అన్నారు. విశ్వవిద్యాలయంలో క్రీడలను ప్రోత్సహించి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. టెన్నికాయిట్ విన్నర్‌గా విఎస్‌యూ, యూనివర్శిటి, రన్నర్‌గా డికే డబ్ల్యు నెల్లూరు, షటిల్ బ్యాడ్మింటన్, విన్నర్‌గా డికే డబ్ల్యు, నిలిచారు. గెలుపోందిన విజేతలకు వీసి సుందరవల్లి బహుమతలు అందజేశారు. ఈకార్యక్రములో ప్రిన్సిపాల్ విజయనంద్ కూమర్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ సునీత, తదితరులు పాల్గోన్నారు.

## కామాక్షితాయి సేవలో ఉన్నత న్యాయస్థానం జస్టిస్ దంపతులు



**బుచ్చి ఏఫ్రిల్ 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికారు జ్నస్వామి, కామాక్షితాయి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ ఏ వెంకటశేషసాయి సతీసమేతంగా శనివారం సాయింత్రం శ్రీవార్లను దర్శించుకున్నారు. వారితోపాటు జిల్లా ప్రదాన న్యాయమూర్తి డా సి యామిని మరియు ప్రోటోకాల్ అధికారి, సినియర్ సివిల్ న్యాయమూర్తి తదితరులు శ్రీవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పుట్లా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు మరియు దేవస్థాన సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి జె వెంకటసుబ్బయ్య అతిదులకు ఆలయ మర్యాదలతో మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారి గోత్రనామలతో పూజలు నిర్వహించారు. శ్రీవార్ల పట్టు శేషవ స్త్రం, తీర్ధ ప్రసాదాలు వేదాశ్వీరచనం అందజేశారు. ఈకార య్రక్రమంలో దేవస్థాన పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, ముంగరశివకుమార్, బుచ్చి ఆర్ఐ సుధా, సిఐ రామారావు, ఎస్ఐ వీరప్రతాప్, న్యాయశాఖ అధికారులు తదతరులు పాల్గోన్నారు.

## ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరాన్ని ప్రారంభించిన కలెక్టర్



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** కావలి పట్టణం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో నూతన వసతులు, హంగులతో రూపొందించిన ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిర పునఃప్రారంభాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు చేశారు. కావలి ఆర్డీవో శీనానాయక్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. కార్యాలయాన్ని, శిలాఫలకాన్ని ప్రారంభించారు. దాదాపు 15 లక్షల రూపాయలు పైచిలుకు ఖర్చు పెట్టి అన్ని హంగులతో సమావేశ మందిరాన్ని రూపొందించారు. కావలి ఆర్డీవో శీనానాయక్ కోరిక మేరకు కలెక్టర్ సమావేశ మందిరానికి నిధులు అందజేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, డివిజన్‌లోని తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసులు, ఆర్అండ్‌బి ఇఇ రామకృష్ణప్రసాద్, ప్రముఖ హోమియో వైద్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వింతా కృష్ణారెడ్డి, రెడ్‌క్రాస్ బాధ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

**నెల్లూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త-వైద్యం** మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు నెల్లూరు కేంద్రంగా ఈనెల 7న 35 నియోజకవర్గాల జోన్ 4 సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వాటి ఏర్పాట్లు తదితర అంశాలపై నేడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుంది. సమావేశానికి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, జోన్ 4 ఇన్‌చార్జ్ అనగాని.సత్యప్రసాద్, ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్ల కోఆర్డినేటర్ బీసీ జనార్ధన్‌రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ముఖ్య నేతలు హాజరు కానున్నారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శనివారం వెలువడిన ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

# 98 శాతం హామీలను నేరవేర్చిన ముఖ్యమంత్రి



**వెంకటాచలం ఏఫ్రిల్ 1 ప్రభాతవార్త** రాష్ట్ర చరిత్రలో ఎన్నికల హామీలను 98 శాతం అమలు చేసిన ఏకైక ప్రభుత్వ తమదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని నిడిగుంటపాళెంలో శనివారం గడప గడప మన ప్రభుత్వ కార్యక్రములో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గోన్నారు.

నిడిగుంటపాళెంలో శ్రీధర్‌రెడ్డి ఆద్వర్యంలో మహిళలు నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ అర్హత గల ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పదకాలు అందజేయటం జరిగిందన్నారు. సాంకేతిక కారణాలతో అందని వారికి వెంటనే అందజేసేందుకు చర్యలు చేపట్టుతున్నామన్నారు. గతంలో శాసన సభ్యులుగా గ్రామాలకు వచ్చినప్పుడు ప్రజలు అనేక సమస్యలు తమ దృష్టికీ తీసుకోని వచ్చేవారని ఇప్పుడు కనీసం ఒక్క ఆర్జీ కూడ రావటం లేదన్నారు. వెంకటాచలం మండలంలో 135 కోట్లలతో అభివృద్ధి సంక్షేమా కార్యరకమాలు చేపట్టామన్నారు. నిడిగుంటపాళెంకు 5,కోట్ల 30 లక్షలతో నిదులు మంజూరు చేసి గ్రామాని అభివృద్ధి చేశామన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అన్ని రంగాలల్లో వినూతమైన కార్యక్రమాలు తీసుకోని వచ్చి సచివాలయ వ్యవస్ద ద్వారా నేరు ప్రజలు ఇంటి ముంగిటికే అందజేశామన్నారు. ఈకార్యక్రములో ఎంపీడివో సుస్మిత, తహశీల్దార్ కృష్ణ, ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, కట్టంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, మండల వెంకటశేషయ్య నరసయ్య అడపాల ఏడుకోండలు, తదితరులు పాల్గోన్నారు.

# చుక్కల భూముల సమస్యలు పరిష్కరిస్తున్నాం



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ప్రభుత్వ భూమికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చుక్కల భూముల సమస్యల్ని పరిష్కరిస్తున్నామని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌లో ఒక ప్రత్యేక సెల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యత పథకాలను ప్రజలకు వర్తింపజేయడంలో కావలి డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మంచిపేరు తేవాలని అధికారులను కోరారు. ఈ ఏడాది వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరిగే అవకాశం వుందని వాతావరణ శాఖ చెబుతుందన్నారు. అందుచేత ప్రజలు తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళికతో సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కావలి డివిజన్ పరిధిలో తాగునీటి సమస్యని అధిగమించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రధాన రహదారి కూడళ్లలో, పాఠశాలలు, వైద్యశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద తాగునీటి వసతిని కల్పించాలన్నారు.

**రెండో పంటకు కూడా సాగునీరు...**

రెండో పంటకు కూడా సాగునీటిని ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. సంబంధిత శాఖల అధికారులు సాగునీరు అందక ఒక్క ఎకరా పంట కూడా ఎండిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. రెండో పంటకు పూర్తి స్థాయిలో నీరు అందించేలా సంబంధిత అధికారులు పాటుపడాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఒకేసారి 3 వేల గృహాల గృహ ప్రవేశాలు...**

కావలి పట్టణ పరిధిలో అందరికి ఇళ్ళ కార్యక్రమం కింద పెద్దఎత్తున ఇళ్ళ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కావలి పట్టణ ముసునూరు మెగా లేఅవుట్‌లో 3 వేల గృహాలు ఒకేసారి గృహ ప్రవేశాలు జరిగేలా ఇళ్ల నిర్మాణాల్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. కావలి మద్దూరుపాడులోని టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అప్పజెప్పలేదన్న ప్రశ్నకు ఇంకా ఎందుకు లబ్ధిదారులకు ఇవ్వలేదని ఆర్డీవోను కలెక్టర్ ప్రశ్నించారు. నెల్లూరులో టిడ్కో హౌస్‌ల్ని లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు.

కావలిలో కూడా వెంటనే ఇవ్వాలని ఆర్డీవోని ఆదేశించారు. కావలి ప్రాంతంలో గ్రావెల్ అక్రమ దందా, అక్రమ లేఅవుట్లు తదితర విషయాల్ని జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కావలిలో ట్రాఫిక్, యాక్సిడెంట్లు సమస్యలు ఎక్కువగా వున్నాయని కలెక్టర్‌కు తెలిపారు. జర్నలిస్టులు అడిగే ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ ఎక్కడ ఆగ్రహం వ్యక్తం చేస్తారన్న భావనతో ఆర్డీవో శీనానాయక్ జర్నలిస్టుల్ని సమావేశం నుంచి పంపించేందుకు తెగ కష్టాలు పడటం చర్చనీయాంశమైంది. ఈ సమావేశంలో కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి డిఎస్పీ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధే వైఎస్ జగనన్న లక్ష్యం



**ఆత్మకూరు, ఏప్రిల్1ప్రభాతవార్త:** మహిళలను ఆర్థికంగా బలవంతులుగా మార్చే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి వారికోసం అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఈ పథకాలతో మహిళలు వారి కుటుంబాలను మరింత వృద్ధిలోకి తెచ్చుకోవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ఆసరా 3వ విడత నగదు చెక్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పొదుపు మహిళలు పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకు అపూర్వ ఆహ్వానం పలికారు. జ్యోతిప్రజ్వలన అనంతరం వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన సందేశాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆవిష్కరించి అందరికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని, అధికారులు, ప్రజా ప్రతినిధులను మెప్మా సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి తాను ఇచ్చిన మాట ప్రకారం 3వ విడత వైఎస్ఆర్ ఆసరా నగదు మహిళల ఖాతాల్లో జమచేశారని, ఎన్నికష్టాలు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం జగనన్న అందరికి సంక్షేమ పథకాలను వర్తింపచేస్తున్నారన్నారు. అందరి సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్రి రాబోయే ఎన్నికల్లో సైతం ప్రజలు ఆశీర్వదించి మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు .వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా మహిళలు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు.

## పది విద్యార్థులకు పరీక్షాసామాగ్రి పంపిణీ



**నెల్లూరు, ఏఫ్రిల్1 ప్రభాతవార్త-విద్య** ఆర్బన్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేట కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్ధులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, బాక్స్‌లు వంటి పరీక్షాసామాగ్రిని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా అర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, ముక్కాల ద్వారకానాద్ పాల్గొని విద్యార్ధులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థి దశలో కీలకమైన 10వ తరగిని పరీక్షలకు హాజరైయ్యే విద్యార్ధులు అందరూ సంతోషంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాదించాలని కోరుకుంట అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యార్ధులకు పరీక్షాసామాగ్రిని పంపిణీ చేయటం జరిగిందన్నారు.

రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పేర్ల సీతారామారావు, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు సుంకు మనోహర్, పాండురంగ అన్నదాసమాజం ప్రధానకార్యదర్శి వైభవ్‌వెంకన్న, వాలవిసేవాధళ్ కోశాధికారి తట్టపర్తి విశ్వనాధం , ఆర్యవైశ్య యువజన విభాగం ప్రధానకార్యదర్శి గాదంశెట్టి హేమంత్, సాధు శ్రీనివాసులు, మురళీ, సత్యం, గుండ్లపల్లి పద్యప్రియ, వాయుగుండ్ల సుప్రియ, చిన్న పద్మజ, కనుమర్లపూడి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# మా ధాన్యం కొనుగోళ్ళు చేయకుంటే ఆత్మహత్యలే శరణ్యం



**జలదంకి, ఏప్రిల్1, ప్రభాతవార్త:** జలదంకి మండలం కమ్మవారిపాళెంలో శనివారం రైతులు తమధాన్యాన్ని రైతుబరోసా కేంద్రంలో కొనుగోలు చేయడంలేదని పురుగుమందు డబ్బాలు చేతపట్టుకొని చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వివరాలలోకి వెళితే మండలంలోని కమ్మవారిపాళెంలో రైతులు షుమారు 20వేల బస్తాల ధాన్యం పండించారు. ఇటీవల అకాలవర్షానికి మండలంలో అత్యధికభాగం రైతులు కోసనిపంట ఆరబెట్టిన ధాన్యం తడిసిముద్దై నష్టపోయిన విషయం తెలిసిందే, అందులో భాగంగ తమగ్రామంలో రైతుల ధాన్యాన్ని రైతుబరోసా కేంద్రంలో ధాన్యాన్ని వ్యవసాయ, పౌరసరఫరాలశాఖ కొనుగోలు చేయడంలేదని ఆగ్రహించిన కర్షకులు బరోసాకేంద్రానికి తరలివచ్చి కేంద్రానికి తాళాలు వేసి పురుగుమందు డబ్బాలు చేతపట్టుకొని బరోసాకేంద్రం ముందు బైటాయించి తమ నిరసనను తెలియజేశారు. ధాన్యంకొనుగోలు చేసేంతవరకు తాము కదలబోమని భీష్మించి కూర్చోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రంగంలోకి దిగిన మండల వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పౌరషరఫరాశాఖ అధికారులు రైతులకు నచ్చచెప్పినప్పటికి వారు వినకపోవడంతో పోలీసులు కూడా రంగప్రవేశం చేశారు. తమకు స్పష్టమైన హామీ ఇస్తేకాని కదలమని చెప్పడంతో ఈవిషయాన్ని పౌరసరఫరాలసంస్త జిల్లా మేనేజర్‌కు అధికారులు తెలపడంతో హటాహుటిన పౌరసరఫరాసంస్త జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు రైతుల వద్దకుచేరుకొని తక్షణమే ధాన్యం కొనుగోలు చేసేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీచేస్తామని రైతులు ఆందోళన విరమించాలని కోరారు. రైతు పండించిన ప్రతి గింజను తాము కొనుగోలు చేస్తామని ఆందోళన పడవలసిన అవసరం లేదని చెప్పారు. దీంతో ధాన్యం తడవకుండ ధాన్యాన్ని రవాణాచేసి మిల్లులకు చేరుస్తామని హామీఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. ఇది ఇలావుండగ శనివారం సాయంత్రంకూడా మండలంలో వాతావరణం వక్కసారిగమారి వర్షం కురవడంతో రైతులు భద్రపరచుకున్న ధాన్యం పట్టలు గాలికి ఎగిరిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు ఇకనైన ప్రభుత్వం స్పందించి రైతలులు నష్టపోకుండ చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనావుంది. రైతుల నిరసనవద్ద ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా జలదంకి ఎస్.ఐ వీరేంద్రబాబు తన సిబ్బందితో భద్రతాచర్యలు చేపట్టారు. ఈనిరసనలో రైతులు కరియావుల అప్పలయ్య నాయుడు, తమ్మినేని రాజగోపాల్, వెంకటేశ్వర్లు, కొమ్మి.సురేష్, గుర్రం రమేష్, నాగూరు ఆదాము, బత్తల మాళి, కరణం మాల్యాద్రి, వింజం గోపి, మక్కిన హరీష్, మహేశ్వరరావు పాల్గొన్నారు.

## కుప్పంలో మున్సిపల్ సిబ్బందిచే గేటు వసూలు

– గుత్తేల వేలాలకు ముందుకురాని కాంట్రాక్టర్లు !!

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో దినసరి గేటు, కూరగాయల మార్కెట్ గేట్లను మున్సిపల్ బిల్ కలెక్టర్లు, సిబ్బంది శనివారం నుంచి వసూలు చేస్తున్నారు. ఏటా మున్సిపాలిటీకి సంబంధించి మార్చి నెలలో వారపు కూరగాయల సంత, దినసరి కూరగాయల మార్కెట్, జంతువధుశాల, కసాయి అంగళ్ళ, ప్రైవేట్ బస్సులనుంచి రుసుము వసూలు, చింత చెట్ల ఫలసాయం తదితర గుత్తేలను బహిరంగ వేలం వేసేవారు. ఈ ఏడాది కూడా మున్సిపాలిటీకి సంబంధించి కమీషనరు రవిరెడ్డి మున్సిపాలిటీ పాలకవర్గం అనుమతితో వేలం పాటల నిర్వహణకు చర్యలు చేపట్టారు. అయితే మూడు దఫాలు వేలం పాటలకు సంబంధించి వేలం తేదీలు ప్రకటించగా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. తొలిసారి వేలం సమయంలో కేవలం ఓ గుత్తేదారు మాత్రమే డిపాజిట్ చెల్లించడంతో వేలం పాటలను రద్దు చేశారు. మూడు దఫాల్లో ఎవరూ టెండర్లు వేయకపోవడంతో ఇక చేసేది లేక మున్సిపల్ అధికారుల ఆదేశాలతో సిబ్బంది రంగంలో దిగారు. శనివారం నుంచి పట్టణంలో గేటు వసూళ్లను చేయడం మొదలు పెట్టారు.

## ప్రభుత్వ భూములు రక్షించాలని ధర్నా

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త




మండలంలోని మల్లానూరు పంచాయతీ పొన్నాంగూరులో ప్రభుత్వ భూములు రక్షించాలని ఎంఆర్‌పిఎస్ నేతలు శనివారం స్థానిక డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టారు. పొన్నాంగూరు పరిధిలోని ప్రభుత్వ హూమిలో తమిళనాడు నుంచి వచ్చిన వేలు అనే వ్యక్తి అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాడన్నారు. అయితే రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని లేకుంటే జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతామన్నారు. కార్యక్రమంలో నేతలు రాజ్‌కుమార్, దేవరాజ్, ప్రకాష్, ఉదయ్‌కుమార్, గోపి, విక్రమ్ పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో కెడిసి విద్యార్థుల జయకేతనం

కుప్పంరూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



తిరుపతి ఎస్వీయు విడుదల చేసిన డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో కుప్పం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఛైర్ పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు. బిఎస్సీ ఎ 'ఎంఎస్‌సిఎస్'లో రూప 9.65పాయింట్లు, ఎంపిసిఎస్‌లో ప్రియాంక 9.55 పాయింట్లు, బిజెడ్‌సిలో య్వంతి 9.17, బికాం 'సిఎ'లో రనిష్క9.15, బిబిఎలో లావణ్య 7.67పాయింట్లతో కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకు లు పాల్గొన్నారు.

## ఊయ్యలవాడ నరసింహ రెడ్డి శిలాఫలకం ధ్వసంను పరిశీలించిన సీఐ

వెదురుకుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని వారపు సంత సమీపంలో ఏర్పాటు చేసిన ఊయ్యలవాడ నరసింహ రెడ్డి శిలాఫలకం ధ్వసం చేయడం పై స్థానికులు ఫిర్యాదు చేయడంతో శనివారం కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. సంఘటన స్థలంలో ధ్వసం మైన శిలా ఫలకం ముక్కలను పరిశీలించారు.ఈ సందర్భం గా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ శిలాఫలకం ధ్వసం చేయడం ఆత్మమాభిమానం దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో కృషి చేసిన ఎందరో మహానుభావుల విగ్రహాలు, శిలాఫలకాలను ఏర్పాటు చేసి వారి గుర్తుచేసుకుంటు భవిష్యత్తు తరాలవారికి ఆదర్శంగా నిలబడే వాటిని ధ్వసం చేయడం విచారకమని అలాంటి వారి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐని కోరారు. ఘటన పై కేసు నమోదు చేసి శిలాఫలకం ధ్వసంకు కారకులైన వారిని త్వరలో పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు ప్రారంభించిన జడ్పీటిసి

వెదురుకుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



మండలంలోని టికెయం.పురం పంచాయితీలో శనివారం నూతన సిమెంటు రోడ్డు పనులను జడ్పీటిసి చలం పాళ్యం సుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ ఏకగ్రీవ తీర్మాణంతో సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో గ్రామాల్లో చక్కగా రోడ్ల వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, కార్యదర్శి సుబ్రమణ్యం, స్థానికులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తడి. పొడి వ్యర్థాలు వేరువేరుగా సేకరణ

– కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



నగర పరిధిలో పారిశుధ్య కార్మికులు తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా సేకరించి వేరువేరుగానే వాహనాల్లో తరలించాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పారిశుధ్య కార్మికులు, వాహనాల డ్రైవర్లను ఆదేశించారు. కమీషనర్ డాక్టర్ జె.అరుణ శనివారం తెల్లవారుజాము రీడ్స్‌పేట, షర్మన్ బాలికోన్నత పాఠశాల పరిసరాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వ్యర్థాలను తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలను నిర్దేశించిన ప్రాంతాలకు తప్పనిసరిగా తీసుకెళ్ళాలని, పూర్తి స్థాయిలో వ్యర్థాలను సేకరించి వాహనాల్లో తీసుకెళ్ళాలని ఆదేశించారు. అలాగే ప్రధాన రహదారుల్లో ఎక్కడా వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా వుండరాదని ఆమె స్పష్టం చేశారు. ప్రతిరోజు ఉదయం 7.30 గంటలకల్లా రోడ్లపై పారిశుధ్య పనులను పూర్తి చేసి వీధులను పరిశుభ్రంగా వుంచడానికి చర్యలు తీసుకోవాలని ఆమె పారిశుధ్య కార్మికులను ఆదేశించారు.

## ఉపాధి సామాజిక తనిఖీ సమావేశం

బంగారుపాళ్యం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో శనివారం మహాత్మాగాంధీ ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా డ్వామా పిడి గంగాభవానీ, విజిలెన్స్ అధికారిణి భాగ్యలక్ష్మీ, ఎపిడి వరప్రసాద్‌లు హాజరయ్యారు. మండల పరిధిలో ఉపాధి పథకం కింద 1,490 పనులకు 5.60 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. పంచాయతీరాజ్‌లో 140 పనులకు గాను 5.70 కోట్ల రూపాయలు వ్యయం చేశారు. సామాజిక అటవీ పథకం కింద ఏడు పనులకు 13.19 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. సామాజిక తనిఖీ బృందం ఈ పనులను సమగ్రంగా తనిఖీ చేసింది. సమాచార బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో 1.48 లక్షల రూపాయల రికవరీకి ఆదేశించారు. అలాగే ఉపాధి సిబ్బందికి 6,400 రూపాయలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపిపి అమరావతి, ఉపాధి ఎపిఓ కిరణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 4న కందగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు

గుడిపాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

197 రామాపురం రైల్వేస్టేషన్ సమీపంలో కందగిరి సుబ్రమణ్యేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 4వ తేదీన ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ సుబ్రమణ్యం నాయుడు తెలిపారు. 4వ తేదీ ఉదయం ప్రత్యేక అభిషేకం, మధ్యాహ్నం కళ్యాణోత్సవం, సాయంత్రం గిరి ప్రదక్షిణ జరుగుతుందని ఆయన తెలిపారు. దాతల సహాయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పూజకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావాలని ఆయన కోరారు.

## అంధకారంలో వనదుర్గాపురం

పాలసముద్రం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాలసముద్రం మండలం వనదుర్గాపురం గ్రామం గత రెండు రోజులుగా అంధకారంగా మారింది. వర్షాలకు విద్యుత్ తీగలు తెగిపడటం, వాటిని ట్రాన్స్‌కో అధికారులు సరి చేయకపోవడంతో గ్రామం అంధకారంలో కొట్టుమిట్టాడుతుంది. ట్రాన్స్‌కో అధికారులు స్పందించకపోవడంతో ప్రజలు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించి చిన్న చిన్న మరమ్మత్తులు చేపట్టడంతో ప్రస్తుతం కొంత నయంగా మారింది. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి సత్వరం గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు విలువలు కూడా కీలకం

ఎంపిపి అశ్విని

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యతో పాటు విలువలు కూడా ఎంతో కీలకమని కుప్పం ఎంపిపి కుమారి అశ్విని మురుగేష్ పేర్కొన్నారు. స్థానిక వికాస్ పబ్లిక్ స్కూల్ 25వ వార్షికోత్సవంకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కుప్పంలో పాతికేళ్లుగా వికాస్ స్కూల్ ఉత్తమ పేరు సాధించిందన్నారు. విద్యార్థుల క్రమశిక్షణకు పాఠశాల మారుపేరన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విద్యాభ్యాసంపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలకు ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డా॥ మంజునాథ్, స్కూల్ డైరెక్టర్, ఇన్‌చార్జ్ రమేష్, ప్రిన్సిపాల్ నౌషాద్, జివి రమేష్, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా నగదు అందజేత

శాంతిపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండలంలోని ఎద్దులపల్లికి చెందిన హంసగిరి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతని కుటుంబానికి శనివారం వైఎస్సార్ బీమా పథకం కింద సర్పంచ్ ఎవి జమరాం,అప్పిరెడ్డిలుపదివేలరూపాయలసాయంను అందించారు.కార్యదర్శి అశ్వత్ నారాయణ, రామూర్తి పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గంగమ్మ సేవలో మాజీ ఛేర్మన్లు

బోయకొండ(చౌడేపల్లి), ఏప్రిల్ 1 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మను మాజీ ఛేర్మన్లు ఎస్.కె.వెంకట్రమణారెడ్డి, రతీదేవిలు దర్శించుకొన్నారు. తొలుత పట్టణంలోని శ్రీమృత్యుంజయేశ్వరస్వామి, షిర్డీసాయిబాబా, రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలను దంపతులిద్దరూ సందర్శించారు. బోయకొండ గంగమ్మ దర్శనాంతరంఅమ్మవారిపవిత్రతీర్థప్రసాదాలందించారు. టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి మనోహర్, జగదీష్‌రాయల్, నరేష్, వాసుదేవరెడ్డి తదితరులు ఆయన వెంట వున్నారు.

## పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌడేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రం చౌడేపల్లిలో ఈనెల 2న విద్యుత్ సరఫరాను 5గంటలపాటు నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎఇఇ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ పరీక్షలను దృష్టిలో వుంచుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకొనే చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరాను ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల దిశగా అడుగువేయాలి

పెద్దపంజాణి ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలదిశగా అడుగులు వేయాలని ఎంపిపి రెడ్డెప్ప,జెడ్పీటీసి సుష్మాకీర్తి,వైకపా మండల కన్వీనర్ బాగారెడ్డి పేర్కొన్నారు.శనివారం పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వెంకటేగౌడ సహకారంతో పదోతరగతి పరీక్షలురాసే విద్యార్థులకు పరీక్షాసామాగ్రిని పంపిణీ చేసారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లల చదువులు బరువుకాకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తోందని,నాణ్యమైన మధ్యాహ్న భోజనం,అమ్మవడి పథకాలను విద్యార్థులకు అందిస్తోందని విద్యార్థులు ఉన్నతమైన చదువును అభ్యసించి ఉన్నత శిఖరాలకు వెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ హేమలత,సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డివారి ఓబుల్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి,కమ్మినాయనిపల్లి శంకర్ రెడ్డి,సర్పంచులు సంఘం అధ్యక్షుడు హరినాథ్,వైస్ ఎంపిపి జిడి.బాబు,పలమనేరు ఏఎంసి డైరక్టర్ శివాడి సురేష్,రాజారెడ్డి,ఎంపిటిసి మోహన్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీల అమలు పూర్తి – ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



గత ఎన్నికల సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల కు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేశారని ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. తేనెబండ వార్డు సచివాలయ పరిధిలోని రాజీవ్ నగర్, మహాత్మనగర్, దర్గామిట్ట, తేనెబండ హరిజనవాడ, తేనెబండ ప్రాంతాల్లో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సక్రమంగా అందుతున్నాయా! లేదా! అని పరిశీలించారు. పథకాలకు ఎవరైనా అర్హులై వుండి మంజూరు కాకుంటే ఇప్పుడు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు పరిశీలించి మంజూరు చేస్తారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ గంగ, నగర పాలక అధికారులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన

గుడిపాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహార పదర్థాలపై అవగాహన కల్పించడమే పోషక పక్వాడ కార్యక్రమం ఉద్దేశమని సిడిపిఓ శ్యామ్ సుగుణ పేర్కొన్నారు. పేయనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సిడిపిఓ శ్యామ్ సుగుణ ఆధ్వర్యంలో పోషక పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు తీసుకోవాల్సిన చిరుధాన్యాలు, కూరగాయలు మొదలైన పోషక పదర్థాలపై అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారంపై వివరించారు. పోషక విలువలతో కూడిన ఆహారం చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు తీసుకొంటే ఎలాంటి వ్యాధులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అనురాధ, లావణ్య, వైద్య సిబ్బంది అన్నపూర్ణ, రిజ్వానా, అంగన్‌వాడీ టీచర్లు బుజ్జి, సోనియా, లక్ష్మీ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా సిలికా మైన్ నిర్వహణ చేసుకోవాలి

చిల్లకూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండలంలోని బల్లవోలు గ్రామంలో సర్వేనెంబర్ 496/1,539, 561,562 లో షుమారుగా 35 ఏకరాల భూమిని 70 సంవత్సరాల నుండి దళితులు వేరుశనగ ఇతర పంటలు సొనకాలవల ద్వారా సాగు చేసుకొని జీవినం సాగిస్తున్నారు. అయితే శుక్రవారం ఒ కంపెనీవారు సిలికా మైన్ అనుమతులు ఉన్నాయని సర్వే చెయించేందుకుపై సర్వేనెంబర్‌లో ఉన్న భూమిని సాగు చేసుకుంటున్నవారు అడ్డుకున్నారని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వర ప్రసాద్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వరప్రసాద్ బల్లవోలు గ్రామంలో పర్యటించి అనంతరం మాట్లాడుతు ఎన్నో సంవత్సరాల నుండి ఎస్‌సి,ఎస్‌టి ,బిసిలు ప్రభుత్వ భూములలో డికెటి పట్టాలు పొంది సాగు చేసుకుంటున్నారని వారికి ఈ సమస్య రావడంతో పై స్దాయి అధికారుల దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు మైనింగ్ ఓనర్లకు హామి ఇవ్వడం జరిగిందని అన్నారు. అదే విధంగా దిశా ఛైర్మన్ డి అరుణ దృష్టికి ఈ సమస్య తీసుకొని పోవడంతో ఆమె కూడా శనివారం ఆ భూములను పరిశీలించి పేద ప్రజలకు దళితులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. దళితులను అసభ్యకరంగా మాట్లాడడం సరైన పద్దతి కాదని సిలికా మైన్ ఓనర్‌కి తెలిపారు. అదే విధంగా అక్రమంగా సిలికానుస్మశాన స్దలాలలో ,పోరంబోకు భూములలోసొనకాలవలవద్ద సిలికా తవ్వకాలు జరిగితే వేలఎకరాలకుసాగునీరుఅందకుండా పోతుందని ,త్రాగునీరు అధికంగా భూగర్భ జలాలు ఎండిపోతున్నాయని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

– ఎంఇఓ సునీల్‌కుమార్

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కోట మండలంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎంఇఓ వెంకట సునీల్‌కుమార్ తెలిపారు. ఆయన శనివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మండలంలోని ఐదు కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోట జిల్లా పరిషత్ బాలుర, బాలికల, ఎస్సీ గురుకుల పాఠశాల, విద్యానగర్‌లోని బాలభారతి, చిట్టేడులోని ఎస్టీ గురుకుల పాఠశాలలో 1016 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. విద్యార్థుల ఉదయం 8.45 గంటలకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. విద్యార్థులు చరవాణి, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకూడదన్నారు. విద్యార్థులతో పాటు విధుల్లో ఉన్న సిబ్బందికికూడాఈనిబంధనవర్తిస్తుందన్నారు.విద్యార్థులుహాల్‌టికెట్లుతప్పకుండాపరీక్షకు తీసుకురావాలన్నారు.గ్రామీణప్రాంతాల్లోహాల్‌టికెట్లు చూపితే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పొందవచ్చని తెలిపారు.

## ఏప్రిల్ 3 నుంచి ఒక్కపూట బడులు

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కోట మండలంలో ఈ నెల 3వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారి వెంకటసునీల్‌కుమార్ తెలిపారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు జరుగుతాయని తెలిపారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ జి.పుల్లారావు తెలిపారు. ఆయన శనివారం విలేఖరులతో మాట్లాడుతూ కోట బాలుర, బాలికల, ఎస్సీ గురుకుల పాఠశాల, విద్యానగర్‌లోని బాలభారతి, చిట్టేడులోని ఎస్టీ గురుకుల పాఠశాలల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద నలుగురికి మించి గుమిగూడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఒకరిపై ఆధారపడకుండా కష్టపడి చదివిన ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని ఎస్ఐ పుల్లారావు సూచించారు.

## ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజలు మెచ్చారు

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజలు బాగా మెచ్చారని కోట మండలం చిట్టేడు ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. శనివారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఇంటింటికి వెళ్లి మెరుగైన వైద్యం అందిస్తున్నామని, ఇందుకు ప్రజలు కూడా బాగా సహకరిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సిబ్బంది గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికి వెళ్లి సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి ఇంటి వద్దే మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో హుండాయ్ ప్రాంగణ ఎంపికలు

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త




కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో శనివారం హుండాయ్ మోటార్స్ ఇండియా కంపెనీ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు శ్యామ్, అనివాష్, అజయ్‌లు విచ్చేశారు. బిటెక్ ఆఖరు సంవత్సరం చదువుతున్న మెకానికల్, ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ విభాగాల నుంచి విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ముందుగా కంపెనీ ప్రతినిధులు కంపెనీ గురించి విద్యార్థులకు వివరించారు. 2006లో హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంగా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. దేశంలో తిరిగే ప్రతి హుండాయ్ కారు ముందుగా హైదరాబాద్‌లో డిజైన్ చేసిన తర్వాతే దాన్ని చెన్నై ప్లాంట్‌లో తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి నుంచి ప్రధానంగా మెకానికల్ విభాగంలో క్యాట్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. వీరికి ముందుగా ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 347 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయగా, 157 మంది విద్యార్థులు టూల్‌టెస్ట్‌కి ఎంపికయ్యారు. టూల్‌టెస్ట్‌లో 68 మంది విద్యార్థులు టెక్నికల్ ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. ఇందులో 28 మంది విద్యార్థులు హెచ్‌ఆర్ రౌండ్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 5 లక్షలు ఇస్తున్నట్లు ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ కిషందర్ తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ కళాశాలకు వచ్చి విద్యార్థులను ఎంపిక చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి జాతీయ కార్యదర్శిపై దాడికి ఖండన

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

బిసి నాయకుడైన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ వాహనంపై దాడిని కోట మండల బిజెపి అధ్యక్షుడు సారంగం రమేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బిజెపి జాతీయ నాయకుడైన సత్యకుమార్‌కు రక్షణ కల్పించలేనప్పుడు ఇక సామాన్య కార్యకర్తలకు రక్షణ ఎలా కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. రాజధాని రైతుల నిరసనకు మద్దతు తెలిపేందుకు సత్యకుమార్ వస్తుండగా, వైసీపీ నాయకులు ఆయన వాహనంపై దాడి చేయడాన్నితీవ్రంగాఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబరీష్, కిసాన్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, యువమోర్చా అధ్యక్షుడు పరశురాంసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో చోరి

చిల్లకూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండలంలోని ఉడతావారిపాళెం గ్రామంలో శుక్రవారం రాత్రి వేంపల్లి రమణమ్మ వేసవి కాలం కావడంతో పక్కట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు రమణమ్మ ఇంట్లో ప్రవేశించి బీరువా పగలగొట్టి బీరువాలో ఉన్న 20 వేల రూపాయాలు నగదు నల్లపూసల దండ,తాళి బొట్టు, కమ్మలు, వెండి గొలుసులు దొంగలించుకొని పోయినట్లు శనివారం చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ బి.గోపాల్ వెంటనే స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీకి వెన్నుపోటు పొడిచిన నలుగురి ఎంఎల్‌ల

కటౌట్లకు అంత్యక్రియలు చేసిన వైసిపి నేతలు

వెంకటగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



వైసిపి పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఎంఎల్ఎలు ఆనం రామనారాయణరెడ్డి,ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డిల కటౌట్లను ఉంచి అంత్యక్రియలను వెంకటగిరిలో వైసిపి నేతలు నిర్వహించారు.అనంతం వారి కటౌట్లను కైవల్యనదిలో నిమజ్జనం చేశారు. జిల్లా గ్రందాలయ సమస్త చైర్పర్సన్ దొంతు శారద మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆశ్సిలతో గెలిచి పార్టీకి వెన్ను పోటు పొడవడం దారుణమన్నారు.ఎంఎల్‌సి ఎన్నికలోల క్రాస్ ఓటింగ్ చేయడం దారుణమన్నారు.కెఆర్‌పిఆర్ ట్రస్టు చైర్మన్ కలిమిలి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నలుగురి ఎంఎల్‌ఎలను ఏమిచేసిన పాపం లేదన్నారు.వారు టిడిపికి అమ్ముడు పోయినట్లు ఆరోపించారు.వారికి పుట్టగతులు ఉండవని తెలిపారు.ప్రజలు తగు గుణపాటం చెపుతారని తెలిపారు.సిఎం జగన్ ఆశ్సిలతో గెలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దనియాల రాద,శ్రీనివాపులు,సర్పంచి మస్తాన్,నాయకులు దొంతు బాలకృష్ణ,మల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

కోట,ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కోట మండలం గూడలి గ్రామ పంచాయతీలోని దక్షణ పోలంకు చెందిన పుట్టయ్య (45) కుటుంబ కలహాల కారణంగా పురుగుల మందు తాగారు. ఆమేరకు బందువులు నెల్లూరులోని ఆస్పత్రికి తరలించారు. వైద్యం చిక్షిత పోందుతూ శనివారం మృతి చెందారు. మృతుడకి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కు మరణించడంతో ఆకుటుంబలో విషాదాచాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ కార్యాలయాల్లో పేదలకు న్యాయం జరగాలి

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సంపతి కోటేశ్వర రావు

ఓజిలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ప్రభుత్వ కార్యాలయాల్లో పేదలకు న్యాయం జరగాలని ఓజిలి మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సంపతి కోటేశ్వర రావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పేదలు ప్రభుత్వ కార్యాలయాలకు పేదలు సమస్యలపై వస్తే ప్రభుత్వ అధికారులు తగిన న్యాయం చేయాలని వాళ్లని ఇబ్బంది పెట్టకుండా వాళ్లకి న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ గత రెండు సంవత్సరాల నుంచి భూ సమస్య పై కాళ్లు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదని మా కుటుంబానికి 1989లో పట్టాలు ఇచ్చి ఉన్నారని 2013వ సంవత్సరం వరకు 1బి అడంగల్ వస్తున్నాయని ఇప్పుడు ఆ భూమిలో వేరు వ్యక్తులు ప్రవేశించి ఇబ్బంది పెడుతున్నారని మాకు న్యాయం చేయాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయం చుట్టూ నిరుపేదలు, మండల ప్రజలు తన సమస్యలు కోసం కార్యాలయాలు చుట్టూ పడి కాపులు కాస్తూ కింద స్థాయి అధికారులు చూస్తాం చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులు కోసం పేదలు కార్యాలయాలకు వచ్చినప్పుడు న్యాయం చేయాలని ఆయన కోరారు

## చిల్లకూరు తహసిల్దారుగా అజ్మతుల్లా ఖాన్

చిల్లకూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



చిల్లకూరు తహసిల్దారు జి.స్వర్ణ మే నెల 2 వ తేది 2022 వ సంవత్సరం చిల్లకూరు తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టి ఇప్పటి వరకు ప్రజలకు సేవలు అందించారు.అయితే శనివారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓగా బదలీ అవడం జరిగింది. ఆమె స్దానంలో బాలాయపల్లిలో డిప్యూటి తహసిల్దారుగా పనిచేస్తున్న పి అజ్మితుల్లాఖాన్ చిల్లకూరు ఇన్‌చార్చి తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు.అనంతరం సిబ్బందితో సమావేశమై పలు సమస్యలు పై మాట్లాడడం జరిగింది. జి స్వర్ణకు వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు.

## బోగోలు బృందావనం వీధిలో తృటిలో తప్పిన విద్యుత్ ప్రమాదం



**బిట్రగుంట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీలోని బృందావనం వీధిలో శనివారం మధ్యాహ్నం శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభం ఒరిగి రోడ్డుకు అడ్డంగా పడటంతో ఘోర విద్యుత్ ప్రమాదం తప్పింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండటం మధ్యాహ్న సమయం కావడం వేసవి తీవ్రతకు జనసంచారం లేకపోవడంతో ప్రాణపాయం తప్పినట్లయింది. ఇటీవల స్తంభం శిథిలావస్థకు చేరుకొని ఏ క్షణమైనా కూలిపోతుందని ఆ ప్రాంతం ప్రజలు తెలియజేయడంతో దాని స్థానంలో వేరొక స్తంభం ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసి వున్నారు.అయితే విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయలేదు. ఇటువంటి పరిస్థితులలో శనివారం మధ్యాహ్నం స్తంభం పడిపోగానే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించడంతో యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతు పనులు చేపట్టి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో పలు చోట్ల కూడా శిథిలావస్థకు చేరుకున్న స్తంభాలు కూలిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం వున్నందును అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## కోదండరాముని బ్రహ్మోత్సవాలలో అన్నదానం

**బుచ్చి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొనిఅక్కడికి వచ్చిన చిరు వ్యాపారస్తులందరికి 18 వవార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి భరత్ ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో సీనియర్ వైఎస్ఆర్ సిపి నాయకులు మేనకూరుసీతారామిరెడ్డి, వైసిపి మండల యువజన నాయకులు మోర్ల భరత్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు భీమతాటివెంకటరమణయ్య, సచివాలయ ఇన్‌చార్జి పుచ్చకట్ల పెంచలయ్య, వైఎస్ఆర్‌సిపి సెల్‌నాయకులు బట్టా విల్సన్, ఎస్‌కె గౌస్,భాషా,దాసరి శేఖర్, వెంకటస్వామి, కృష్ణ, నరేష్, మలిశెట్టి పెంచలయ్య, వేణు, లక్కాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ కళాశాలలో హెచ్‌సిఎల్ ప్రాంగణ ఎంపికలు



**బిట్రగుంట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**బోగోలు మండలం ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం హెచ్‌సిఎల్ కంపెనీలో నెట్‌వర్క్, అనలిస్ట్ ఉద్యోగాలకు పాక్ క్రియేటర్స్ పొల్యూషన్ నుంచి ఆపరేషన్ మేనేజర్ నవనీతం రాజమణి, శ్యామల ఎంపికలు నిర్వహించారు. ఇందులో 135 మంది విద్యార్థులు హాజరు కాగా 30 మంది ఫైనల్‌గా ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.ఎన్.రెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, ఏవో రమణారెడ్డి, వివిధ విభాగాలధిపతులు, ప్రాంగణాల ఎంపికల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే నివాసంలో సచివాలయ కన్వీనర్ల అత్యవసర సమావేశం

**బిట్రగుంట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, సచివాలయ కన్వీనర్లతో ఆదివారం కావలిలోని శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో అత్యవసర సమావేశం జరగనున్నదని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తెలిపారు.ఈ సమావేశానికి సచివాలయ పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## రైతుల ధాన్యం కష్టాలను తెలుసుకొని పలకరించిన బొల్లినేని

**జలదంకి,ఏప్రేల్1,ప్రభాతవార్త:** జలదంకి మండలం కమ్మవారిపాళెం రైతాంగం ధాన్యపుకొనుగోలు కష్టాలు నిరసనకు దిగినవైనాన్ని తెలుసుకున్న ఉదయగిరి మాజీశాసనసభ్యుడు బొల్లినేని వెంకటరమారావు శనివారం రైతులతో ఫోల్లోపరామర్శించారు.వారి కష్టాలను గూర్చి అడిగితెలుసుకున్నారు.ఫిబ్రవరిలో కోతలుకోసి ధాన్యాన్ని ఆరబెట్టినవైనం అధికారులు ఇచ్చినహామీలు,ప్రస్తుత వాతావరణ పరిస్తితులు,అప్పులుతెచ్చి పెట్టిన పెట్టుబడులు వంటి దీనస్తితిని వారు బొల్లినేనికి వివరించి బావురుమన్నారు.అన్నీవిన్న బొల్లినేని వారిని ఓదార్చి తప్పకన్యాయం జరుగుతుంగి మీకండగ మేముంటాం అధైర్యపడకండి వెంటనే జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు,జె.సిలతో మాట్లాడి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని ఓదార్చారు.దీంతో వారు ఆయనకు కృతజ్జతలు తెలియజేశారు.

## మిషన్ వాత్సల్య స్పాన్షర్‌షిప్‌కోసం ధరఖాస్తులు చేసుకోండి



**నెల్లూరు టౌను,ఏప్రేల్1,ప్రభాతవార్త:**కేంద్ర ప్రాయోజిత పదకం మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్‌కోసం ధరఖాస్తులు చేసుకోవలసిందిగ నెల్లూరు జిల్లా ఐ.సి.డి.ఎస్‌ప్రాజెక్టుడైరెక్టర్ కె సౌజన్య కోరారు.శనివారం జిల్లాకేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతు 18సంవత్సరాలలోపు రక్షణ,సంరక్షణ అవసరమైన పిల్లల కుటుంబాలు వారి ఆర్థిక,వైద్య,విద్య,అభివృద్ధి అవసరాలకు తీర్చడానికి ఈపదకం ఎంతో ఆదుకుంటుందని అన్నారు.ఐతే షరతులతోకూడిన ఆర్థికస హాయం మాత్రమే లభిస్తుందన్నారు.దీనిద్వారా నెలకు ఒక్కొక్కరికి 4000 వేల రూపాయలు అందుతుందన్నారు. ఈస్పాన్సర్‌షిప్‌కోసం ధరఖాస్తుచేసుకొనే కుటుంబాలు గ్రామీణ ప్రాంతమైతే 72వేల రూపాయలు పట్టణప్రాంతాలైతే 36వేల రూపాయలు కుటుంభ వార్షిక ఆదాయం మించకూడదని ఆమె స్పష్టంచేశారు.పూర్తి వివరాలు తెలుసు కునేందుకు కావలి రెవెన్యూడివిజన్ ప్రాజెక్టు అధికారి చరవాణి నంబర్ 9133072909, నెల్లూరు రెవెన్యూ డివిజన్ జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ అధికారిమొబైల్ నంబర్ 9000789793,ఆత్మకూరు రెవెన్యూడివిజన్ లీగల్ కంమ్ ప్రొబెషనరి అధికారి 7901597321,కందుకూరు రెవెన్యూ డివిజన్ సోషల్‌వర్కర్ 9177671631,7901597324 మొబైల్ నంబర్లకు సంప్రదించి సమాచారం తెలుసుకోవచ్చని ఆమె సూసించారు.

## యోగా వలన అనేక ఉపయోగాలు



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి యోగా కార్యక్రమాలపై ప్రత్యేక దబుష్టి సారిస్తే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దేవిక తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం విద్యార్థులకు యోగాపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన ప్రతి విద్యార్థి మెదడు కూడా పదును పడడమే కాకుండా ఒక విధమైన ఆత్మ సంతృప్తి, పట్టుదల కూడా వారిలో మెరుగుపడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## 10వతరగతి పరిక్షలకు ఏర్పాట్లు

**చేజర్ల,ఏప్రిల్1ప్రభాతవార్త:** చేజర్ల మండలంలో సోమవారం నుండి నిర్వహించనున్న 10వ తరగతి పరిక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నెల్లూరు డిప్యూటీ డిఇఒ భిక్షాలు తెలిపారు. మండలంలో 404మంది 10వ తరగతి పరిక్షలకు హాజరవుతున్నారని వీరిలో 391మంది రెగ్యులర్ విద్యార్థులని, 13మంది ప్రవేటు విద్యార్థులన్నారు. వీరికోసం రెండు పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చేజర్ల ఉన్నతపాఠశాలలో 188మంది, సివిఆర్ అండ్ ఎస్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 216మంది విద్యార్థులు పరిక్షలు వ్రాయనున్నారని ఆయన తెలిపారు. పరిక్షా కేంద్రాలకు సంబంధించి సిబ్బంది నియామకం పూర్తయిందన్నారు. ఈపరిక్షా కేంద్రంలో ఆదూరుపల్లి , తూర్పుపల్లి, తూర్పుకంభంపాడు, చేజర్ల, దామారు ఉన్నతపాఠశాలలతోపాటు బొద్దులూరు సుబ్బరామానాయుడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల , నాగులవెలటూరు, అబ్బూరు మహాలక్షమ్మ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు చేజర్ల లుంబినీ విద్యాలయం, మానస విద్యాలయం విద్యార్థులతోపాటు ఆదూరుపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పరిక్షలు వ్రాయనున్నట్లు ఆయన తెలిపారు. పరిక్షా కేంద్రాల ప్రాంగణంలో 144వ సెక్షన్ అమలులో ఉందని , పరిక్షలు ప్రశాంతంగా జరిగేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు.

## చలివేంద్రం ఏర్పాటు



**వరికుంటపాడు,ఏప్రేల్1,ప్రభాతవార్త:** ప్రజల దాహార్తిని తీర్చడంకోసం సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ మరియు ఆటో యూనియన్‌వారు సంయుక్తంగ చలివేంద్రాన్ని ఏర్పాటుచేయడం ప్రశంశనీయమని ఎస్.ఐ బాలమహేంద్రనాయక్ అన్నారు.శనివారం స్తానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు.మజ్జిగను పంపిణీచేశారు.ఈసందర్భంగ ఎస్.ఐ మాట్లాడుతు మండల కేంద్రానికి ప్రతినిత్యం వివిద పనుల నిమిత్తం ప్రజలు వస్తుంటారని వేసవికాలంలో ప్రజల దాహర్తిని తీర్చడంకోసం చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు.ఈసందర్భంగ సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ మాట్లాడుతు వివిద రకాల పానీయాలకోసం ప్రజలు అధిక ధరలను చెల్లించడంచూసి ఆటో యూనియన్స్‌తో కలసి చలివేంద్రాన్ని చేశామని మంచినీరు వృధాచేయకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ,ఆటోయూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్యాయత్నం



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** వివాహం చేసుకుని ఇద్దరు బిడ్డలు కలిగిన ఓ వివాహిత శనివారం పురుగులమందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన కోవూరులోని తాలూకా ప్రాంగణంలో శనివారం సంచలనం కలిగించింది. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన ఎస్‌కే షాహిన శనివారం తాలూకా ఆఫీస్ ప్రాంతానికి వచ్చి అక్కడ ఉన్న బల్లపై కూర్చొని తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు ప్యాకెట్‌ను తాగేసింది. రాజేష్-రవితేజల కారణంగా తాను ఈ ఆత్మహత్య చేసుకుంటున్నానని, తన చావుకు వారే కారణమని ఓ కాగితం మీద రాసి పురుగులమందును తాగేసింది. వాంతులు చేసుకుంటున్న తరుణంలో ఆ ప్రాంతంలో వెళ్తున్న మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, టవికుమార్‌లు వెంటనే షాహినను ఆటోలో కోవూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యులు తాగిన పురుగుల మందును కక్కించే ప్రయత్నాన్ని చేపట్టారు. ఈ మేరకు కోవూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎంబెడెడ్ సిస్టమ్‌పై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులపై అవగాహన చేసుకోవడమే కాకుండా ఫండమెంటల్ ఆఫ్ ఎంబెడెడ్ సిస్టమ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంబెడెడ్ వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫండమెంటల్ ఆఫ్ ఎంబెడెడ్ సిస్టమ్ ద్వారా విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి దోహదం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టన్ డాక్టర్ జి. సుబ్బారావు, సమన్వయకర్త డి. సురేషన, డీన్ పి. చక్రపాణి, కళాశాల ఈసీ విభాగాధిపతి డాక్టర్ ఎం. పెంచలయ్యలు పలు సూచనలు చేశారు.

## చెట్టుకు ఢీకొన్న కారు - స్వల్పగాయాలు



**చేజర్ల, ఏప్రిల్1ప్రభాతవార్త:**చేజర్ల మండలం చిత్తలూరు సమీపంలో ఓ కారు ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొన్న సంఘటన శనివారం సాయంత్రం జరిగింది . నెల్లూరుకు చెందిన ఓ కుటుంబం వారు మడపల్లిలోని ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళుతుండగా చిత్తలూరు సమీపంలో అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు బాగా దెబ్బతినింది. అయితే అందులో ప్రయాణిస్తున్న వారికి మాత్రం స్వల్ప గాయాలైనాయి. ప్రతిరోజు ఈప్రమాదం జరిగిన ప్రదేశంలో పదిమంది వరకు కూర్చొని ఉండేవారు . శనివారం అద ృష్టవశాత్తు రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో రోజు అక్కడ బాతాఖాని వేసేవారు హమ్మయ్య పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరిపీల్చుకున్నారు. ఎస్ఐ మరిడినాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు వివరాలను నమోదు చేశారు.

## నూతన ఎస్ఐ గా వై.రంగనాథ్



**వింజమూరు,ఏప్రిల్1ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో నూతన ఎస్ఐగా వై.రంగనాథ్ తాజాగా బాధ్యతలు చేపట్టారు. 2004బ్యాచ్‌కు చెందిన రంగనాథ్ నెల్లూరు సౌత్ ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తూ అనూహ్య పరిణామాల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వింజమూరు సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ దిశగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు . శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. మండలంలో ప్రస్తుతం శ్రీరామనవమి, చెన్నకేశవస్వామి ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో ప్రజలు భక్తిపావశ్యంతో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో అశ్లీల ప్రదర్శనలు, అసాంఘిక కార్యకలాపాలను ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పోలీసు శాఖ నియమ నిబంధనలకు అనుగుణంగా ఉత్సవ కమిటీలు ముందస్తు అనుమతులు పొందాలని తెలిపారు .మండలంలో ఎక్కడైనా బెట్టింగులు, పేకాట, కోడిపందాలు , బెల్టుషాపుల నిర్వహణ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇప్పటికే మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. జిల్లా ఎస్పీ విజయారావ్, కావలి డియస్పీ వెంకటరమణ, కలిగిరి సిఐ సాంబశివరావ్‌ల ఆదేశాల మేరకు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు విశేషంగా కృషి చేస్తామన్నారు.

## సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమి క్లాసులు ప్రారంభం



**వింజమూరు,ఏప్రిల్1ప్రభాతవార్త:**వింజమూరులోని గాయత్రీనగర్ లో సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అకాడమీ క్లాసులు శనివారం వింజమూరు చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మాశిలామణి ప్రారంభించారు. ఈసందర్భంగా మాశిలామణి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే అతి పెద్ద మండలమైన వింజమూరులో విద్యార్థుల కొరకు సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ ఏర్పాటుతో ఎంసెట్ కోచింగ్ ఇంజనీరింగ్ చేయాలనుకునేవారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ ప్రాంత విద్యార్థులు ఎడ్యుకేషనల్ అకాడమీని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం కేంద్ర డైరెక్టర్ సురేంద్రరాజు , ప్రిన్స్‌పాల్ ఎం.మాల్యాద్రి మాట్లాడుతూ ఈనెల 5నుండి రెండు బ్యాచ్‌లు క్లాసులు ప్రారంభమవుతాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ వసతి ఉందన్నారు. తక్కువ ఫీజుతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆసరాగా ఈ అకాడమీ ఉంటుందన్నారు .అనుభవజ్ఞులైన కార్పోరేట్ అధ్యాపకులతో ఇంజనీరింగ్ ప్రవేశానికి అవసరమైన కోచింగ్ అందజేస్తామన్నారు. అనంతరం డాక్టర్ మాశిలామణిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బిజిఎం వెంకటేష్‌నాయుడు, అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, బి.సుందరయ్య, విద్యార్థులు , వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోటీతత్వాన్ని అలవరుచుకోవాలి

**CHANGE OF NAME**

I, BODDU SURESH (OLD NAME), Resident fo Mohammadapuram Village, Podalakuru Mandal, Nellore District, Andhra Pradesh, India. Hence I Have changed my name to **BODDU SURESH REDDY (NEW NAME) S/O BODDU MALAKONDA REDDY**, here after my name is known as **BODDU SURESH REDDY** (NEW NAME)

**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి పోటీతత్వాన్ని అలవరుచుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని కోవూరు సీఐ కె. రామకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రాఘవ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి గత సంవత్సరాలుగా పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేయడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి వేడు కల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగితే ఫలితాలు మీ వెంటే ఉంటాయన్నారు.కోవూరు ఎస్సై డి. వెంకటే శ్వరరావు, మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుతీ కుమార్‌లు పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉన్నారు.

## సత్యకుమార్ పై దాడి అమానుషం



**వింజమూరు,ఏప్రిల్1ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై రాజధాని ప్రాంతంలో జరిగిన ముష్కరుల దాడి అమానుషమని వింజమూరు మండల బిజెపి శాఖ అధ్యక్షుడు దేగా మధు యాదవ్ ధ్వజమెత్తారు. బిజెపి నేతలపై దాడికి పాల్పడ్డ అరాచక శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా వెళ్ళి నిరసన తెలిపారు .అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా దేగా మధు మాట్లాడుతూ అమరావతి పరిరక్షణ సమితి చేస్తున్న కార్యక్రమాలు 1200రోజులకు చేరిన నేపథ్యంలో బిజెపి పార్టీ సంపూర్ణ మద్ధతు తెలిపేందుకు వెళ్ళిన జాతీయ కార్యదర్శి సత్యకుమార్, ఆయన అనుచరులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసులు, బిజెపి మండల కార్యదర్శి మెంటా రమేష్, నాయకులు డిసి వెంగయ్య , చేగు శ్రీనివాసులు , బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందజేసిన డాక్టర్ రామస్వామి



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** కావలి ఆర్టీసి డిపో పరిధిలోని దాదాపు వంద బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్సుల నిర్వహణ కొరకు కావలి డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ మంచికంటి రామస్వామి శనివారం మెడికల్ కిట్లను ఆర్టీసి డిపో మేనేజర్‌కు అందజేశారు. దాదాపు 30 వేల రూపాయల పైచిలుకు విలువ చేసే ఫస్ట్ ఎయిడ్ బ్యాండెడ్ సామాగ్రిని డాక్టర్ రామస్వామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడారు. ఆర్టీసి సంస్థ అభివృద్ధికి ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ రామస్వామి సహకరిస్తున్న తీరును అభినందించారు. కరోనా కష్టకాలంలో కార్మికులకు, ప్రయాణికులకు ఆయన అవగాహన సామాగ్రిని కూడా అందజేశారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే ప్రాథమిక చికిత్స అందజేస్తే గాయపడిన వారి ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా వుంటాయన్నారు. సిబ్బందికి ప్రాథమిక చికిత్స అవగాహన కల్పించడంతో పాటు ఫస్ట్ ఎయిడ్ బాక్సుల నిర్వహణకు దాతల సహకారాన్ని తీసుకుంటున్నామన్నారు. ఈ విషయం డాక్టర్ రామస్వామికి తెలియజేయడంతో వెంటనే మెడికల్ కిట్లను అందజేశారన్నారు. కార్మికుల, ప్రయాణికుల తరపున డాక్టర్ రామస్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు పాల్గొన్నారు.

## నుడా అప్రూవల్‌తో శ్రీనిధి గోల్డెన్ సిటీ లేఅవుట్‌లో విద్యుత్ సరఫరా



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గంలో అతి పెద్ద లేఅవుట్ అయిన శ్రీనిధి గోల్డెన్ సిటీ నుడా అప్రూవల్‌తో విద్యుత్ సరఫరాను కల్పించామని కావలి ట్రాన్స్‌కో ఎడిఇ భానునాయక్ తెలిపారు. ఈ లేఅవుట్‌లో విద్యుత్ సరఫరా కార్యక్రమాన్ని ఎడిఇ భానునాయక్, ఎఇ వసంతకుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని సదుపాయలు కల్గిన శ్రీనిధి గోల్డెన్ సిటీ లేఅవుట్‌లో నుడా అప్రూవల్‌తో బ్యాంకు రుణం, 40 అడుగుల రోడ్డు, 80 అడుగుల రోడ్డు కల్గిన కావలి పట్టణంలో ఏకైక లేఅవుట్ శ్రీనిధి గోల్డెన్ సిటీలో నిండు వెలుగుల కాంతివంతంగా విద్యుత్ సరఫరాను తాము ప్రారంభించడం పట్ల వేముల కేశవులనాయుడుకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి గోల్డెన్ సిటీ వ్యవస్థాపకులు వేముల చెన్నకేశవులనాయుడు మాట్లాడుతూ కావలి ప్రాంతంలో పేద,మధ్యతరగతి ప్రజలు ఇళ్ల కట్టుకొని సంతోషంగా వుండాలన్న సంకల్పంతో హైవేకి కావలి నడిబొడ్డులో అప్రూవల్ లేఅవుట్‌ని ఏర్పాటు చేశామన్నారు. అందరికి అందుబాటులో తక్కువ ధరతో నిర్ణయించడం వల్ల కష్టమర్ల ఆదరణ పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టర్ రామిరెడ్డి కృష్ణారెడ్డి, వేలమూరి హజరత్‌రెడ్డి, వైసిపి నేతలు షేక్ షాహుల్ హమీద్, మేడికొండ ఉమాశంకర్, పి.యిర్మియా ప్రభాకర్, అళహరి రామకృష్ణ, కె.రామకృష్ణ, వెంకటరెడ్డి, వాకా వెంకట్రామిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, విద్యుత్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాలీఫ్రెండ్స్ ఆధ్వర్యంలో 10విద్యార్థులకు పరీక్షాసామాగ్రి పంపిణీ



**నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్త-విద్య:** జాలీఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక రంగనాయకులపేట పిఎంఆర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా జాలీఫ్రెండ్స్ అధ్యక్షులు కోట సూర్యనారాయణ మాట్లాడుతు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కొరుకుంటూ అమ్మవారి దగ్గర పూజ చేసి పరీక్షా సామాగ్రి(పెన్నులు,అట్టలు,స్కేల్స్)ను పంపిణీ చేయటం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షలుబాగా రాయాలని ఆయన కొరుకున్నారు.ప్రతి ఏటా తమ జాలీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేయటం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రతిఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు సామాగ్రిని పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చలువాది శరణ్ కుమార్, హనుమంతరావు, వెంకు, సునీల్, విక్టర్, శశి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షితాయి అన్నదానానికి 25 వేలు వితరణ



**బుచ్చి ఏప్రిల్ 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి రేబాలకు చెందిన కీశే బొబ్బా ఆదిశంకర్‌రెడ్డి జ్ఞాపకార్ధం ఆయన సతీమణి అహల్యమ్మ శ్రీవార్ల నిత్యాన్నదానానికి 25 వేల రూపాయాలు, రెండు శాశ్విత నవావరణ పూజకు 32232 రూపాయాలు విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుదు,దేవస్థాన కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి జె వెంకటసుబ్బయ్య, దాతలకు వారి కుటుంబసభ్యులకు శ్రీవార్ల దర్శనం కల్పించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను శేషవస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి సభ్యులు గుమ్మా రఘురామయ్య, తదతరులున్నారు.

## మారిన వాతావరణంతో రైతుల్లో ఆందోళన



**బిట్రగుంట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శనివారం సాయంత్రం అకస్మాతుగా వాతావరణం మారిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విపరీతమైన గాలులు, సన్నటి చినుకులతో వర్షం వస్తుందనే ఆందోళనతో కోసిన పంటని, ఆరబెట్టిన ధాన్యాన్ని పట్టలతో కప్పే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో సియంఆర్ కొనుగోలులో జాప్యం జరుగుతుండటంతో ఈ విధంగా ఎంతకాలం వుండాలని వారు ఆవేదన చెందుతున్నారు.

## ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు టిడిపి మానుకోవాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని వాటిని మానుకోవాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో శనివారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు గెలిచామని టిడిపి నాయకులు సంకలు గుద్దుకుంటున్నారని, ఎంపిటిసి,సర్పంచ్, జెడ్పీటీసీ, మున్సిపాల్టీ,కార్పొరేషన్లలో ఏకగ్రీవంగా రాష్ట్రం మొత్తం వైసిపి కైవసం చేసుకుందన్నారు.తెలుగుదేశం పార్టీది బలుపు కాదని వాపు మాత్రమేనన్నారు. ప్రజలు జరగబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీకి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్దంగా వున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని వాగ్దానాలు నెరవేరుస్తున్నాం కాబట్టి ప్రజల అండదండలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎల్లవేళలా వుంటాయన్నారు. నన్ను రెండు సార్లు గెలిపించిన కావలి నియోజకర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ మధ్యకాలంలో వైసిపి పార్టీకి సంబంధించిన వారు కావాలని లేనిపోని అపోహలు కల్పిస్తూ కుట్రలు చేస్తున్నారని వాటిని నమ్మవలసిన అవసరం లేదని అటువంటివి చేస్తే హైకమాండ్ కూడా సహించదని వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని వైసిపి నాయకులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, బీమా రంగారావు, బాబురావు, బసవయ్య, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, ఎపివో కాంతారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.

## నేడు మంత్రి కాకాణిరాక పొదుపు మహిళలకు ఆసరా చెక్కు పంపిణి

**మనుబోలు,ఏప్రిల్1,ప్రభాతవార్త**రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మనుబోలుకు విచ్చేస్తున్నారని వై.కా.ప మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి తెలిపారు.కోదండరామపురంలో ఆదివారం ఉదయం 11గంటలకు సి.పి.ఆర్ కాళ్యాణమండపంలో పొదుపు లక్ష్మి గ్రూపు మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తారని హరగోపాల్‌రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమం ముగిసిన వెంటనే దువ్వూరు సుబ్బారెడ్డి కళ్యాణమండపంలో సచివాలయ కన్వీనర్లతో సమావేశమై సమీక్షిస్తారని ఈకార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## కావలి రెడ్‌క్రాస్ ఎన్నికల్లో ప్రాణహాని, దొంగ ఓట్ల హవా
## ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన రెడ్‌క్రాస్ బాధ్యులు



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ఆదివారం జరగనున్న కావలి రెడ్‌క్రాస్ ఎన్నికలలో పోటీ చేసే వ్యక్తులకు ప్రాణహాని వుందని, దొంగ ఓట్ల హవా సాగుతోందని రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు, ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న పోతురాజు ఆంతోనిబాబు అలియాస్ టోనిబాబు ఆరోపించారు. శనివారం కావలి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి కొంతమంది రెడ్‌క్రాస్ బాధ్యులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దొంగ ఓట్లతో సంఘవిద్రోహశక్తులు బెదిరిస్తున్నారన్నారు. అధికార పార్టీని అడ్డంపెట్టుకొని పోలీస్ వ్యవస్థని నిర్వీర్యం చేసి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికలు సజావుగా జరిగేలా ఆర్డీవో చర్యలు చేపట్టాలన్నారు. ఆదివారం జరిగే ఎన్నికలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో శీనానాయక్‌లు పోలీస్ వ్యవస్థ పటిష్టంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. 2019లో జరిగిన ఎన్నికలలో అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకోవడంతో హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. రక్తదాత ప్రాణదాత అన్న విషయం అందరు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఎన్నికలలో పోటీ చేస్తున్న ఎస్.కె.కరీముల్లా సాహెబ్, మరికొంత మంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కావలి, నెల్లూరు ఎమ్మెల్యేలకు, నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

## కృత్రిమ గర్భధారణ ఏఓ ఉచితం



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలోని గేదెలకు మరియు ఆవులకు ఏప్రిల్ 1 నుంచి జూలై 31 వరకు కృత్రిమ గర్భధారణ ఏఓ ఉచితంగా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. కోవూరులోని కొత్తూరు రోడ్డులోని పశుగణాభివృద్ధి సంస్థ కారానయలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కృత్రిమ గర్భధారణ విషయమై పశు పోషకులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఒక్క పశువుకు ఒక్క స్ట్రానే వాడాలని మొదటి, రెండవ విడత కృత్రిమ గర్భధారణకు మాత్రమే ఏఓను పశు పోషకులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ మూడవ కృత్రిమ గర్భధారణకు అవరమైతే దానికి మాత్రం సంస్థకు రుసుము చెల్లించాలన్నారు. ప్రతి కృత్రిమ గర్భధారణను ఎన్ఏఐపీ పోర్టల్‌లో ఖచ్చితంగా అప్‌లోడ్ చేయాలని ఈ సందర్భంగా సంస్థ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ టి. సోమయ్య తెలిపారు. ఇటువంటి మంచి అవకాశాన్ని పశుపోషకులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మేలుజాతి పశువుల ఉతనపత్తి చేసి అధిక పార దిగుబడి ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రాఘవ ఆంగ్ల మాద్యమ పాఠశాలలోవిద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు సభను అలరింపజేశాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలోని అన్ని కళలను బయటకు తీసి అధికారుల ప్రశంసలు కూడా పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుతీ కుమార్ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉన్నారు.

## డిగ్రీ సెమిష్టర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన జెనెక్స్ విద్యార్థులు



**నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్త–విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ మూడవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక హరినాధపురంలోని జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి యూనివర్శిటీ ర్యాంకులు కైవశం చేసుకున్నారు. బిఎస్సీ ఎమ్మెసీఎస్ విభాగంలో కె.గాయత్రి 9.37జిపిఏ, ఏ.రుషిత9.34, కె.పావని9.30లు సాధించి సత్తా చాటారు. ఎమ్మెసిఎస్‌లో కె.దీపిక 9.22 జిపిఏ, షేక్.కరీష్మా9.3లను కైవశం చేసుకున్నారు. అలాగే బికాం విభాగంలో ఎస్‌కే.అర్షియా సుహాన 9.37, పి.తేజశ్విని9.17, ఐ.శివప్రణతి 9.9తో ప్రతిభ చాటారు. బిసిఏలో పిసాయికీర్తి 9.20, జి.చెంచులక్ష్మీ 9.18, వై.చాతుర్య 9.16లు సాధించారు. బిబిఏ విభాగంలో ఏ.ప్రసన్నతేజ 9.8, ఎం.పద్మజాదేవి9.5 జిపిఏలు సాదించి యూనివర్శిటీ స్థాయిలో ప్రతిభ కనపరిచారు.ఈ సందర్భంగా యూనివర్శిటీ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్థానిక కళాశాలలో యాజమాన్యం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జెనెక్స్‌విజన్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఎస్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు మాట్లాడుతు తమ విద్యార్థులు యూనివర్శిటీ ప్రథమర్యాంకులు సాధించటం గర్వకారణమన్నారు. అత్యల్ప ఫీజులతో అసాదారణ ఫలితాలు సాధిస్తున్న ఘనత తమకే దక్కుతుందన్నారు. ఒత్తిడిలేని విద్య, విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ, వారాంతపు పరీక్షలు, అనుభవం కలిగిన అధ్యాపకులచే ఉత్తమ విద్యాబోధన వంటివి తమ విజయాలకు కారణమన్నారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.అనిల్ కుమార్, అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ



**నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్త–విద్య** నెల్లూరు జిల్లా రేబాలలోని తమ నూతన వెంచర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నామని వర్చూసా లైఫ్ స్పేస్ అధినేత వాయుగుండ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మొగలులు సామ్రాజ్యం వ్యాప్తి చెందుతున్న తరుణంలో మరాఠి వంశానికి చెందిన ఛత్రపటి శివాజీ వారికి వ్యతిరేఖంగా పోరాటాలు, యుద్దాలు చేసి విజయం సాధించారన్నారు. ఇతర దేశాలకు చెందిన రాజుల జై త్ర యాత్రలకు అడ్డుకట్ట వేసిన శివాజీ మహరాజ్ తన విజయపరంపరను అనేక దశాబ్దాలు కొనసాగించారన్నారు. దేశ సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రోత్సహిస్తూ భావితరాలకు అందేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మనదేశానికి చెందిన ఛత్రపతి ధీరత్వానికి ఇతర దేశాలు బానిసలు కాక తప్పలేదని, ఆయన రాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించారన్నారు.వీరత్వానికి, ధీరత్వానికి ప్రతీకకగా చెప్పుకునే ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని తమ నూతన వెంచర్‌లో ఏర్పాటుచేసుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా జిల్లాలోని అతిరధ మహారదులు పాల్గొననునా న్నరన్నారు.అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ జిఎం, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని కలిసిన గుంటుపల్లి దంపతులు



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని తాడేపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జోన్ 3 ఆర్టీఎస్ కోఆర్డినేటర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నేత గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి దంపతులు కలిశారు. చంద్రబాబుతో కొద్దిసేపు ముచ్చటించారు. జోన్ 3 పరిధిలోని 5 పార్లమెంట్లకు సంబంధించి 35 నియోజకవర్గాలలో జరుగుతున్న ఆర్టీఎస్ కార్యక్రమాలను గుంటుపల్లి శ్రీదేవి చౌదరి చంద్రబాబుకు వివరించారు. గుంటుపల్లి దంపతుల్ని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్యవైశ్య కౌన్సిలర్ దేసుయుగంధర్‌పై వైసిపి దాడి దుర్మార్గం

**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** తెనాలి కౌన్సిల్ సమావేశంలో ఆర్యవైశ్య కౌన్సిలర్ దేసు యుగంధర్‌పై అధికార వైసిపి కౌన్సిలర్లు రౌడీయిజానికి దిగి దాడులు చేయడం అత్యంత దుర్మార్గమని కావలి టిడిపి సీనియర్ నేత, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు దుయ్యబట్టారు. శనివారం తెనాలిలో జరిగిన బంద్‌లో పోలీస్ చర్యలతో సొమ్మసిల్లిపడిపోయిన వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండి రాకేష్‌కు సపర్యలు చేస్తున్న తటవర్తి వాసు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వైశ్యులపై పథకం ప్రకారం జగన్ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న వైశ్య సోదరులు ఈ దాడులను ముక్తకంఠంతో ఖండించాలని రానున్న ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి బుద్దిచెప్పాలని తటవర్తి వాసు పిలుపునిచ్చారు.

## 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారానికి పరుచూరు ఎస్ఐ చేయూత



**మర్రిపాడు,ఏప్రిల్1ప్రభాతవార్త:** చుంచులూరు ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులనిర్వహణ సమయంలో ఆకలిబాధ లేకుండా చదువుకోవడం కోసం గ్రామానికి చెందిన నాగరాజుపల్లి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్ధం వారి కుమారులు రాజా , పరుచూరు ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్‌సి.ప్రసాద్‌లు నెల రోజులుగా అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. శనివారం తన తల్లి పద్మావతమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పద్మావతమ్మను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూగత నాలుగు సంవత్సరాలుగా ప్రత్యేక తరగతుల సమయంలో తను చదివిన పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం కోసం పర్చూరు ఎస్ఐ ఎస్‌సి ప్రసాద్, వారికుటుంబ సభ్యులు సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కలిశెట్టి రాజేంద్రకుమార్, కలిశెట్టి వంశీ, విశ్రాంతుపాధ్యాయురాలు కంచి అరుణ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్ విష్ణుకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల వివక్షత తగదు



**నెల్లూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త–వైద్యం** అధికార పార్టీ ఎమ్మెల్యేలకు రైతుల పట్ల వివక్షత తగదని, రైతులే దేశానికి వెన్నుముకని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి మండిపడ్డారు. శనివారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న జిల్లా బీజేపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి మాట్లాడుతూ రైతులకు సంబంధించి ఇరిగేషన్ అడ్వైజరీ కమిటీ బోర్డు మీటింగ్ జరుగుతుంటే అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు ఆ సమావేశానికి హాజరు కాకపోవడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో పాల్గొంటేనే రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించగలరన్నారు. రైతులు సకాలంలో నీరు అందించకపోవడంతోనే గతంలో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వెల్లడించారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులను పట్టించుకున్న వారే కరువయ్యారన్నారు. రైతుల కోసం ప్యాడ్ సెంటర్లను పెట్టామని ఆ సమావేశంలో చెప్పారని అవి జిల్లాలో ఒకటి రెండు చోట్ల మాత్రమే పెట్టారని జిల్లావ్యాప్తంగా ఎప్పుడు ఏర్పాటు చేస్తారో తేల్చకపోవడంతో రైతులకు అయోమయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్నటితో రబీ కాలం అయిపోయిందని దానిని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తె ఇప్పుడు దిగుబడి అయిన వడ్లను కొనుగోలు చేసే అవకాశం ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో డబ్బును వారి వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. హమాలీలకు, రవాణా, గోతాల ఖర్చులను తక్షణమే ప్రభుత్వం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఏబి సమావేశంలో 4లక్షల 25వేల ఎకరాలకి నీరు అందిస్తున్నామని చెప్పడం జరిగిందని, అయితే కాలువల్లో పూడికలు తీయ్యకపోతే చివరి ఆయకట్టు వరకు నీరు ఏలా చేరుతుందని ఆంజనేయరెడ్డి ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన వెంటనే కాలువల్లో సిల్ట్ తొలగించాలన్నారు. అమరావతియే రాజధానికి కావాలని పోరాటం మొదలు పెట్టి నిన్నటితో 1200రోజులు పూర్తి చేసుకున్న తరుణంలో వారిని పరామర్శించేందుకు వెళ్ళి వస్తున్న తరుణంలో అక్కడ సత్యకుమార్‌పై దాడి చేయడం దారుణమన్నారు. 2024లో గతంలో టీడీపీకి పట్టిన గతే వైసీపీకి పట్టబోతోందన్నారు. నందిగామ ఎంపీ సురేష్ రౌడీలాగా వ్యవహరిస్తూ అందరిపై దాడులు చేస్తాడని ఆరోపించారు. దాడికి పాల్పడిన నందిగామ సురేష్‌ని ఆయన అనుచరులను తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సత్యపై దాడి జరుగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం హేయం అన్నారు. గతంలో రాష్ట్రంలో ఎప్పుడూ శాంతిభద్రతలు ఇంత దుర్మార్గంగా పోలీసు వ్యవస్థ దిగజారిపోవడం దుర్మార్గమన్నారు. ఏపీ ప్రజలు 2024లో ఇతర పార్టీలకి పోటీ కాదని, వైసీపీకి ప్రజలకి మధ్య పోరాటమే ఎన్నికలని ఆయన పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. ఈ ప్రభుత్వ పెద్దలు అభద్రతాభావంలో ఉన్నారని దీంతో వివేకా హత్య కేసులో సిబిఐ దర్యాప్తుతో నిరాశ నిస్పృల్లో ఉన్నారని ఆ భయంతోనే అనేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. గూగుల్ టేక్ అవుట్‌లో ఎవరెవరు ఎక్కడ ఉన్నారో గుర్తించారని ఇది తొలగించలేని ఏవిడెన్స్‌ని దీంతో రెచ్చపోతున్నారని, ఏది ఏమైనా వారికి కఠిన శిక్షలు పడతాయన్నారు. ఈ సమావేశంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలం.బుజ్జిరెడ్డి, కుడుముల.గిరికుమార్‌గౌడ్, సురేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి కాయల.మధు తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డిని కలిసిన రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు



**నెల్లూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డిని అల్లీపురంలోని ఆయన నివాసంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గూడూరు బ్రాంచ్ నాయకులు కలిసి ఆయనను శాలువా కప్పి, పూలబొక్కేను అందచేసి సన్మానించారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంపై వారు ఆయనను అభినందించారు. శుక్రవారం విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా రైల్వే మ్యాన్ ఫెడరేషన్ సభలో తీర్మానించిన మేరకు న్యూ పెన్షన్ స్కీమ్‌కు వ్యతిరేకంగా, ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌కు సానుకూలంగా టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి రాఘవేంద్ర, యూత్ చైర్మన్ శేఖర్, యూత్ కోఆర్డినేటర్ మనోహర్, కేవీ.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నగర అధ్యక్షుడుగా మామిడాల మధు



**నెల్లూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడుగా మాజీ కార్పొరేటర్ మామిడాల.మధును తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా.చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయుడు ఉత్తర్వులతో నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి మధుని నియమించినట్లు టీడీపీ కార్యాలయం నుంచి శనివారం వెలువడిన ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇళ్లు కోల్పోయిన బాధితులకు అండగా జనసేన



**నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్త–విద్య** అధికార పార్టీ నాయకులు హుకుం, అధికారుల అత్యుత్సాహంతో ఇండ్లుకోల్పోయి రోడ్డుల పాటు అయిన నగరంలోని స్థానిక 45వ డివిజన్ గచ్చుకాలువ నిర్వాసితులకు న్యాయం జరిగేవరకు తమ పార్టీ అండగా ఉంటుందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శనివారం ఆయన బాధితులతో కలిసి జనసేన లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్ కార్యాలయనికి చేరుకుని న్యాయపరంగా అన్యాయాన్ని ఎదురించేందుకు అవసరమైన సహాయాన్నిచేయమని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విచక్షణా రహితంగా నిరుపేదల ఇండ్లు కూలగొట్టిన సంఘటన తమ అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి వెల్లిందన్నారు. కేంద్ర కమిటి ఆదేశాల మేరకు తాము బాదితులకు ప్రత్యామ్నాయ పునరావాసం కల్పించేవరకు బాధితులకు అండగా ఉంటామన్నారు. ఇందులోబాగంగా నేడు న్యాయ సలహాలు తీసుకుని దురుసుగా ప్రవర్తించిన అధికారులపై పోలీసులకు పిర్యాదు చేయటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో బాధితుల పక్షాన కోర్టులో కేసులు వేయనున్నామని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో నిరుపేదలు, కూలి పనికి వెళ్లేవాళ్లు నివాసం ఉంటున్నారన్నారు. వీరికి కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా నిభందనలకు విరుద్దంగా సాయంత్రం సమయంలో ఇంటిలో మనుషులు ఉన్నా కూలదోశారని ఆరోపించారు. ఈ క్రమంలో ఆనేకమందికి గాయాలు కూడా అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల తీరు సక్రమంగా లేదన్నారు. పేదలతో ఇష్టానుసారంగా ప్రవర్తించిన వారికి సరైన శిక్ష పడేలా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్‌గౌడ్, కందర్, రాజా, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ముక్కాల



**నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక పార్ధసారధి నగర్‌లో కార్పోరేషన్ స్థాయి నాన్ మెడలిస్ట్ బ్యాడి మ్మంటన్ టోర్నమెంట్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఆటగా పేరుగాంచిన బ్యాడ్మింటన్‌కు జిల్లాలో మంచి ఆదరణ లబిస్తుందన్నారు. ఇటువంటి టోర్నమెంట్‌ల నిర్వహణతో క్రీడాకారుల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, అందరూ ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న వాహనాల బహిరంగ వేలం

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలో ఇటీవల పట్టుబడిన వాహనాలను ఈ నెల 6వ తేది ఉదయం 10 గంటలకు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎస్‌ఈబీ ఉత్తర్వుల మేరకు బహిరంగ వేళం నిర్వహిస్తున్నట్లు కోవూరు సెబ్ సీఐ నరహరి తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల పలు కేసుల్లో పట్టుబడిన అశోక్ లైలాండ్ మినీ ట్రక్-1, హోండా యాక్టివా స్కూటీ -1, కావాసాకి బజాజ్ బాక్సర్-1 ఎస్‌ఈబీ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో బమిరంగవేళం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు ఆధార్, పాన్ కార్డులు ఉండి ఈ వేళం పాటలో పాల్గొనాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలో 10 శాతం దరావత్తు కట్టి పాటలో పాల్గొనాలన్నారు.